janodaya

# జనోదయ

RNI No - APTEL/2022/81596

కరీంనగర్ ఆదివారం 30.03.2026 సంపుటి : 03 సంచిక : 113 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Sunday 30.03.2026 Volume: 03 Issue 113 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190

జర్నలిస్టుల సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION



మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# మూసీ ప్రక్షాళన

రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు

# చేసి తీరతాం

## ఎవరు అడ్డుకోవాలని చూసినా ప్రాజెక్టు ఆగదు

- అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు నిలవదు
- ఇది దైవ కార్యం
- సీఎం రేవంత్ రెడ్డి
- ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన
- ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు
- ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం..
- ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి.. ప్రజలే మాకు దేవుళ్లు
- వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం
- చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం
- ఢిల్లీలా హైదరాబాద్‌ను కానివ్వం

హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం.



# 50 వేల మందిని రోడ్డున పడేసేందుకు కుట్ర..

## ఈఎంఐలు ఎవడు కట్టాలి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్:** మూసీ సుందరీకరణ పేరుతో 50 వేలమందిని రేవంత్ రెడ్డి రోడ్డున పడేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. పేదల ఇళ్లను కూల్చి మూసీ సుందరీకరణ చేపట్టడానికి బీఆర్ఎస్ వ్యతిరేకమని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ఎత్తున చేపట్టాలనుకుంటున్న మూసీ సుందరీకరణతో పేదలు రోడ్డున పడతారని కేటీఆర్ తెలిపారు. రేవంత్ సర్కార్ ఈ ప్రాజెక్ట్ పేరు ఎత్తినప్పటి నుంచి ప్రజల మధ్య తిరుగుతూ బాధితుల మొర వింటున్న కేటీఆర్ ప్రజల్లోని వ్యతిరేకతను వెల్లడించారు.'మొన్న నేను పాదయాత్ర చేస్తే చిన్న పిల్లగాడు వచ్చి అంకుల్ నా కిడ్డీ బ్యాంక్ తీసుకొని రేవంత్ రెడ్డికి ఇచ్చి మా ఇల్లు వదిలేయండని చెప్పమని చెబుతున్నాడు. మధ్యతరగతి ప్రజలు పైసా పైసా కూడబెట్టి లోన్ తెచ్చుకొని ఇల్లు కట్టుకుంటే.. ఇవాళ వాళ్ళ అందరిని ఎత్తి అవతల పడేస్తా అంటే ఈఎంలు ఎవడు కట్టాలి?' అని రేవంత్ సర్కార్ వైఖరిని కేటీఆర్ ప్రశ్నించారు.ఈ సందర్భంగా పేదలైతే ఒకలా, పెద్దలైతే మరోలా వ్యవహరిస్తున్న హైడ్రాపై కూడా కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్ అంటూ పేదల ఇళ్లను కూల్చేందుకు ఏమాత్రం ఆలోచించని హైడ్రాకు రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఇంటికి దారి మాత్రం తెలియడం లేదని కేటీఆర్ విమర్శించారు.

# ఇషాన్ కిషన్ కెప్టెన్ ఇన్నింగ్స్

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ మొదటి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్(80) రెచ్చిపోయాడు. కెప్టెన్ ఇన్నింగ్స్‌తో విరుచుకుపడిన అతడు జట్టుకు స్కోర్‌నందించాడు. ఆర్సీబీ పేసర్ జాకబ్ డఫ్ఫీ(3-22) ధాటికి ఆరంభంలోనే కష్టాల్లో పడిన సన్‌రైజర్స్‌ను హెన్రిచ్ క్లాసెన్(31)తో ఆదుకున్న ఇషాన్ సిక్సర్లతో హోరెత్తించాడు. సాల్ట్ మెరుపు ఫీల్డింగ్‌తో అతడు ఔటయ్యాక ఆఖర్లో అనికేత్ వర్మ (43) దంచేశాడు. 19వ ఓవర్లో ఈ చిచ్చరపిడుగు 17 పరుగులు పిండుకోగా.. హైదరాబాద్ 201 పరుగులు చేయగలిగింది. పంతొమ్మిదో సీజన్ ఆరంభ పోరులో టాస్ ఓడిన సన్‌రై జర్స్ హైదరాబాద్ ఆదిలో తడబ డినా కోలుకుది. టాపార్డర్ విఫలమైన చోట ఇషాన్ కిషన్(80 38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. హెన్రిచ్ క్లాసెన్(31) జతగా 97 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పిన ఇషాన్ భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. అనంతరం అనికేత్ వర్మ(43 18 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) నేనున్నాగా అంటూ తనమార్క్ విధ్వంసంతో ఆర్సీబీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇషాన్, అనికేత్ మెరుపులతో ఆరెంజ్ ఆర్మీ ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.



## పడిక్కల్ ఊచకోత..

7లో..

### ఆరంభ పోరులో సన్‌రైజర్స్ ఓటమి

# అమరావతిలో పాత్రికేయుల నివాసాల కోసం భూమి

## ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి, మార్చి 28:** విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ 11వ ప్లీనరీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో హైదరాబాద్‌లో ప్రెస్ క్లబ్‌లకు, జర్నలిస్టులకు విలువైన ప్రాంతాల్లో భూములిచ్చామన్నారు. అమరావతిలోనూ పాత్రికేయుల నివాసాల కోసం భూమి కేటాయించేందుకు సానుకూలంగా పరిశీలిస్తామని భరోసానిచ్చారు. మండల రిపోర్టర్లకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించడం సహా జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రమాద బీమా సౌకర్యాన్ని పది లక్షల రూపాయలకు పెంచామని.. డెస్క్ జర్నలిస్టులకు, సబ్



ఎడిటర్లకూ అక్రిడిటేషన్, బస్సు ప్రయాణ రాయితీలు కల్పించామని చెప్పుకొచ్చారు. 'అమరావతిలో భూమి మానిటైజేషన్ ప్రాజెక్ట్ అయినప్పటికీ.. ఓ పద్ధతి ప్రకారం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిర్ణయం తీసుకుంటాం. గతంలో కేవలం కమ్యూనిస్ట్ పార్టీలే తమ సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవడానికి సొంత పత్రికలను కలిగిఉండేవి. కానీ.. నేడు రాజకీయ నాయకులే స్వయంగా మీడియా సంస్థలను నడుపుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమైన ధోరణి. వృత్తిపరమైన మీడియా, రాజకీయ పార్టీల యాజమాన్యంలోని మీడియాల మధ్య స్పష్టమైన తేడా ఉండాలని నేను కోరుకుంటున్నాను' అని చంద్రబాబు పేర్కొన్నారు. నేటి కాలంలో సోషల్ మీడియా ఓ పెద్ద సవాలుగా మారిందని సీఎం అన్నారు. కొందరు వ్యక్తులు కేవలం అసభ్యకరమైన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి, ఇతరుల వ్యక్తిత్వ హననం చేయడానికే సామాజిక మాధ్యమాలను వాడుతున్నారని మండిపడ్డారు. 'తప్పుడు ప్రచారాలతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఇది దేశానికి చాలా ప్రమాదకరం. దీనిని ఎలా నియంత్రించాలో, ప్రజలను ఎలా చైతన్యపరచాలో మనమందరం ఆలోచించాలన్నారు.

# భార్యతో అసహజ శృంగారం నేరం కాదు

## మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు

**గ్వాలియర్:** ఓ కేసులో మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. భార్యతో 'అసహజ శృంగారం' జరిపారన్న ఆరోపణలపై భర్త మీద ఐపీసీ సెక్షన్ 377 కింద కేసు నమోదు చేయడం చెల్లదని స్పష్టం చేసింది. ఈ మేరకు గ్వాలియర్ ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళ్తే.. మధ్యప్రదేశ్‌లోని భిండ్ జిల్లాకు చెందిన ఓ మహిళ తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది.తన భర్త తనపై అసహజ శృంగారానికి పాల్పడ్డాడని, వరకట్నం కోసం వేధించాడని, దాడిచేసి బెదిరించాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు ఆమె భర్తపై సెక్షన్ 377 (అసహజ నేరాలు), 498 (వరకట్న వేధింపులు), 323 (దాడి), 506 (బెదిరింపులు) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని కోరుతూ భర్త హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మిలింద్ రమేష్ ఫడ్కే, సెక్షన్ 377 కింద నమోదైన కేసును కొట్టివేశారు.వివాహిత దంపతుల మధ్య జరిగే లైంగిక చర్యలను ఈ సెక్షన్ కింద నేరంగా పరిగణించలేమని ధర్మాసనం అభిప్రాయపడింది. వైవాహిక బంధంలో భర్త తన భార్యతో చేసే లైంగిక చర్య అత్యాచారం కాదని సెక్షన్ 375 లో ఉన్న మినహాయింపును కోర్టు ప్రస్తావించింది. అందువల్ల భార్యాభర్తల మధ్య జరిగే అసహజ సంభోగాన్ని కూడా సెక్షన్ 377 కింద నేరంగా చూడలేమని స్పష్టంచే సింది. అయితే వరకట్న వేధింపులు, దాడి, బెదిరింపులకు సంబంధించిన ఇతర సెక్షన్ల కింద కేసులను కొట్టి వేయడానికి కోర్టు నిరాకరించింది. అసహజ శృంగార



ఆరోపణ మినహా ఇతర ఆరోపణలపై విచారణ కొనసాగించాలని ఆదేశించింది. ఇటీవల గ్వాలియర్-చంబల్ ప్రాంతంలో వైవాహిక వివాదాల్లో సెక్షన్ 377ను ఆయుధంగా వాడుతున్నారని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది.

# అంగన్వాడీ సమస్యలను పరిష్కరిస్తాం

## చిన్నారుల కోసం 'తొలి ముద్ద' పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్:** అంగన్వాడీ చిన్నారులకు అల్పాహారం అందించేందుకు 'తొలి ముద్ద' పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఉప్మా, కిచిడీ మిక్స్‌ను చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్‌గా అందించనుంది ప్రభుత్వం.ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..'గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యమిచ్చారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రత ఉంది.. కానీ పౌష్టికాహారం అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తోంది. అందుకే తాజాగా.. బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా ప్రారంభించాం. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా.. అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టింది' అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు ముఖ్యమంత్రి. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని, సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోందని వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామన్నారు. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా వారి సమస్యలనే పరిష్కరిస్తామని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీమ్, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అలాగే ఎల్బీ స్టేడియంలో లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఆటల పోటీలు నేడు, రేపు కొనసాగనున్నాయి. ఆదివారం రవీంద్ర భారతిలో కల్చరల్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.

# సకాలంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జనోదయ, మంథని:**



ఆర్ అండ్ బీ శాఖ ద్వారా చేపట్టిన అభి వృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆర్ అండ్ బీ శాఖ అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్ద పల్లి కాటారం పరిధిలో జరుగుతున్న రొడ్డు విస్తరణ, బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచిం చారు. లింగాపూర్ రొడ్డు సంబంధించి విస్తరణ పనులు, మీడియన్, పెప్‌లైన్ పనులు చేయాలని అన్నారు. రోడ్డు విస్త రణ పనులు సంబంధించి విద్యుత్ పోల్స్ తరలింపు పనులు పూర్తి చేయా లని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. పెద్దపల్లిలో నిర్మించిన ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, సంబంధిత వివరాలను ఎంబీ రికా ర్డులలో నమోదు చేసి బిల్లులు సమ ర్పించాలని కలెక్టర్ తెలిపా రు. మానేరు నది పై చేపట్టిన బ్రిడ్జి టెండర్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రోడ్లు నిర్మించే సమయంలో త్రాగు నీటి పైప్ లైన్ పనులకు డ్యా మేజి జరుగకుండా చూడాలని అన్నారు. మంథని గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలి పారు. కునారం ఆర్ఓబి సంబంధించి అప్రోచ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూ సేకరణ పూర్తి చేశామని, అక్కడ ఇండ్ల, ఇతర నిర్మాణాల కూల్చివేత పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మం థని స్టేడియం నిర్మాణానికి సంబం ధించి అవసరమైన అను మతులు త్వరగా సాధించేలా చర్యలు తీసుకోవా లని కలెక్టర్ సూచించారు. ఈ సమా వేశంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, డీఈలు, ఏఈలు సం బంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3న ఉచిత నేత్ర వైద్య శిబిరం

### వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన చెన్నూర్ సిఐ బన్సీలాల్



**చెన్నూరు : జనోదయ ఆర్సీ**

చెన్నూర్ పట్టణ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారీ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఏప్రిల్ 3వ తేదీన పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్ వేదికగా నిర్వహించనున్న ఈ శిబిరానికి సం బంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం రోజున చెన్నూర్ సిఐ బన్సీలాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడు తూ, పేద ప్రజల చెంతకు నాణ్యమైన వైద్య సేవలను చేరవే స్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని కొనియాడా రు. చెన్నూర్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజ లు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కా ర్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జాడి తిరుపతి, ట్రెజ రర్ నిమ్మల సాగర్, సభ్యులు పెద్దింటి పున్నం చందు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ నేత్ర శిబిరంలో పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచిత నేత్ర వైద్య చికిత్సలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# బీసీలకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీయే

### బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదు

### బీఆర్ఎస్ వాకౌట్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఘాటు విమర్శలు

**జనోదయ, మంథని:**

అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్‌పై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. బీసీలకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీయేనని, వారి పదేళ్ల పాలనలో బీసీలకు ఉపయోగపడే దేమీ జరగలేదని విమర్శించారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదన్నారు. ప్రధాన అంశాలపై చర్చ జరుగుతున్న సమయంలో వాకౌట్ చే యడం వారి చిత్తశుద్ధి లేమికి నిదర్శ నమని వ్యాఖ్యానించారు. వాకౌట్ చేస్తే పూర్తిగా చేయాలని, మధ్యలో వెళ్లి మళ్లీ సభలోకి రావడం ప్రజలు గమనిస్తున్నా రన్నారు. బీసీ సంక్షేమానికి తమ ప్రభు త్వం కట్టుబడి పనిచేస్తోందని, దీనిని చూసి అసహనం వ్యక్తం చేస్తూ బీఆర్ ఎస్ విమర్శలు చేస్తోందని అన్నారు. రా హుల్ గాంధీ ఆలోచనల మేరకు బీసీ రిజర్వేషన్లపై ముందడుగు వేస్తే, ప్రతిపక్షం వెనక్కి లాగే ప్రయత్నం చే స్తోందని ఆరోపించారు. రవాణా శాఖలో పారదర్శకత కోసం టెక్నాలజీ ఆధారిత సంస్కరణలు చేపట్టామని, ఆర్టీసీని గతంలో నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు విమర్శలు చేయడం విచిత్రమ ని అన్నారు. గతంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె సమయంలో మాట్లాడేందుకు కూ డా ముందుకు రాలేదని గుర్తుచేశారు. ఇంకా తమ ప్రభుత్వానికి సమయం ఉందని, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవే



ర్చుతామని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ నాయ కత్వంలో బీసీలకు ఇచ్చిన హామీలను రాజ్యాంగ సవరణ ద్వారా అమలు చేస్తామని తెలిపారు.






# విద్యుత్తు వాహనాల చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

### వర్ధన్నపేట నియోజకవర్గానికి 100 ఇవి బస్సులు కావాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**జనోదయ, వర్ధన్నపేట, మార్చి 28:**

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వరంగల్ మండల పరిధిలో గల పైడిపల్లి గ్రామ సమీపంలో సుమా రు 5 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ఆ స్థలం లో నూతన విద్యుత్ వాహన చార్జిం గ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని వర్ధ న్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో మంత్రిని ఎమ్మెల్యే శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సమస్యలను మంత్రికి వివరిస్తూ... ఇ.వి. స్టేషన్ ఏర్పాటు వల్ల ప్రాం తీయ రవాణా సౌకర్యాలు మెరుగు పడటంతో పాటు, పర్యావరణానికి అనుకూలమైన ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతుందని తెలిపారు.

**100 కొత్త ఇ.వి. బస్సులు కావాలి..**

నియోజకవర్గానికి 100 కొత్త ఇ.వి. బస్సులను కేటాయించాలని, ఈ బస్సుల ద్వారా ప్రజలకు మెరుగైన, ఆధునిక రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఆయన విశదీకరించారు.



బస్ స్టేషన్, బస్సుల నిర్వహణలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వా లని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఆర్టీసీలో స్థానికులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధి వేగవం తం అవుతుందని ఆయన అభిప్రా యపడ్డారు.

**సానుకూలంగా స్పందించిన మంత్రి..**

ఎమ్మెల్యే విన్నవించిన విషయాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సాను కూలంగా స్పందించారు. ప్రతిపా దనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేదు

**రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ధ్వజం**



**జన్మదిన, హనుమకొండ, మార్చి 28:**
బీజేపీకి చెందిన 44 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అత్యాచార, లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారని, బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేదని,ఈ ఆరోపణలపై రాజకీయ రక్షణ కింద ఆయా నేతలకు బీజేపీ రక్షణ కల్పిస్తోందని రాష్ట్ర కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆరోపించారు. హన్మకొండలోని డీసీసీ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రధాని మోడీ మహిళలకు గౌరవం ఇవ్వాలని అంటారు. కానీ దేశంలో మహిళల మీద జరుగుతున్న దాష్టీకాల మీద మాత్రం పెదవి విప్పరు అని అన్నారు.బీజేపీ ఎంపి సుబ్రమణ్య స్వామి కొంతమంది మహిళలు ప్రధానితో అక్రమ సంబంధం వల్లనే ఎంపీలుగా, మంత్రులుగా ఎదిగారని ఆరోపించారు అని తెలిపారు. ప్రధాని మోదీ నియోజకవర్గం వారణాసిలో గత ఏడాది 1686 మహిళలపై నేరాలు జరిగాయని, ఇది పాలన వైఫల్యానికి నిదర్శనం అని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ మంత్రుల పరిస్థితి రేపిస్టులను వెనకేసుకురావడం, విద్వేషాలు రెచ్చగొట్టేలా మతపరమైన స్టేట్ మెంట్ లు ఇవ్వడం బిజేపి లోని కొందరు ప్రజాప్రతినిధులకు పరిపాటిగా మారింది అని మండి పడ్డారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కేంద్రంలో బిజెపి చేస్తున్న అరాచకాలను చూపిస్తూ జిల్లాలలో ప్రెస్ మీట్ లు పెట్టాలని అన్నారు.సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నీలం పద్మ, బంక సరళ, నునావత్ రాధా, రాష్ట్ర జిల్లా మహిళా నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి పైప్ లైన్లలో లీకేజీ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

**- రామగుండం మేయర్ మహంకాళి స్వామి**



**జనోదయ, గోదావరిఖని, మార్చ్ 28:**
నీటి సరఫరా పైప్ లైన్లలో లీకేజీలను యుద్ధ ప్రాతిపదికన అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. శారదా నగర్ పి జి కళాశాల ఎదుట డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ లలో ఏర్పడిన లీకేజీలను మరమ్మత్తు చేస్తున్న పనులను శనివారం ఆయన అక్కడే కూర్చొని పర్యవేక్షించారు. లీకేజీ కారణంగా ప్రశాంత్ నగర్ నుండి పవర్ హౌజ్ కాలనీ వరకు దాదాపు నాలుగు డివిజన్‌లలో నీటి సరఫరా కు అంతరాయం ఏర్పడినందున సాయంత్రం లోపు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రేపటి నుండి నీటి సరఫరా యధాతధంగా కొనసాగాలని ఆదేశించారు. లీకేజీ ఎవరు గుర్తించినా ఫోన్ నెం . 9392483959 కు సమాచారం లేదా ఫోటో తీసి లొకేషన్ వాట్సాప్ చేయాలని అన్నారు. మునిసిపల్ సేవలకు సంబందించి ఏ లోపం తలెత్తినా పై నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు కూడా నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ప్రతి కనెక్షన్‌కు నీటి సరఫరా నిలిపివేసే వాల్వ్ అమర్చుకోవాలని సూచించారు. ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని వేసవి కాలంలో నీటి కొరత ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# మధురానగర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

**జనోదయ : గంగాధర మార్చి 28:**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ దశ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గంగాధర మండలం మధురానగర్ గ్రామంలో లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రారంభించారు. గ్రామంలోని వీఎస్ గార్డెన్స్ వద్ద ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరానికి ప్రాంతీయ వాహన డ్రైవర్ల నుంచి మంచి స్పందన లభించింది. ఆటో, లారీ, కార్ తదితర వాహన డ్రైవర్లు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. నిపుణులైన వైద్యులు డ్రైవర్లకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి సూచనలు అందించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో కంటి చూపు కీలకమని వైద్యులు, పోలీసులు డ్రైవర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డ్రైవర్లు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ప్రయాణికుల భద్రతను కూడా కాపాడవచ్చని తెలిపారు. ఈ శిబిరం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, రజిని, మండల





ఎంపీడీవో రాము, మండల తహశీల్దార్ రజిత, సర్కిల్ ఎస్ఐలు వంశీకృష్ణ,రాజు,నరేష్ రెడ్డి,సర్పంచులు పాల్గొన్నారు.




# బొగ్గు గనుల్లో టీబీజీకేఎస్ ఆందోళనలు

**-మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ -**





**జనోదయ, మందమర్రి మార్చి 28:**
సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికుల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలని, అసెంబ్లీలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క వాఖ్యలను నిరసిస్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో ఏరియాలో గనులు, డిపార్ట్ మెంట్‌లపై ఆందోళనలు నిర్వహించారు. శనివారం ఏరియాలోని కేకే 5 గనిపై నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెలలో మూడు సార్లు మెడికల్ బోర్డు నిర్వ హించి కార్మికుల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మెడికల్ బోర్డు నిర్వహించి, సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జులై, నవంబర్ నెలలో నిర్వహించిన మెడికల్ బోర్డులో అర్హత కలిగి అన్ఫిట్ చేయని కార్మికులకు తిరిగి మెడికల్ బోర్డు నిర్వహించి అర్హులైన వారిని అన్ఫిట్ చేయాలని కోరారు. విజిలెన్స్, మారుపేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలను నిరసనగా జరిగే పోరాటంలో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గని మేనేజర్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెం ట్ జె రవీందర్, సెంట్రల్ ఆర్గనైజే షన్ సెక్రెటరీ ఓ రాజశేఖర్, గని ఫిట్ కార్యదర్శి వీరారెడ్డి, ఏరియా నాయకులు శివ నాయక్, బొడ్డు మల్లేష్, పోలు సంపత్, సాయి క్రిష్ణలు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఆగడాలు

**జనోదయం, మంథని:**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియుల ఆగడాలు శృతి మించిపోతూ వున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తే చర్యలు తప్పవు. ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు. మద్యం మత్తు లో వాహనాలు నడపొద్దని అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా, క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. దీనికితోడు అధికారుల తనిఖీలు అంతంతమాత్రమే. దీంతో మం దుబాబులకు పూర్తిస్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటి పడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు. జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాల్లో అయితే ఇక చెప్పనక్కర్లేదు. మద్యం మత్తులో ఏంచేస్తున్నామో తెలియక మందుబాబులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా రహదారులను సైతం అడ్డాగా మార్చుకొని మరీ తాగుతున్నారు. పరిమితి ఎక్కువై తూలుతున్నారు. కొన్ని సందర్భాల్లో నడవడానికీ వీలుకాక పడిపోతున్నారు. దీనివల్ల ఇతరులకు ఇబ్బందులు తప్పటం లేదు. కార్పొరేషన్, మునిసిపాలిటీ, పట్టణాలు,మండలంలలో రోడ్ల వెంబడి మద్యం షాపులు వున్నాయి. కొన్ని మద్యం షాపులలో మద్యం ప్రియులు తాగడానికి సిట్టింగ్ సౌకర్యం లేక పోవడం వల్ల మద్యం షాపుల ముందే మద్యం తాగి నానా రభస చేస్తూ, గొడవలు అయిన సందర్భములు గలవు. రోడ్డు మీద మద్యం ప్రియుల వాహనాలు నిలిపి దారి గుండా వెళ్లే వారికి ఇబ్బంది కలగ చేస్తూ వున్నారు. గ్రామాలలో వున్న యువత కూడా మద్యం కి అలవాటు పడి గుంపుగా మద్యం షాపులకి వచ్చి అక్కడే సేవించి వెల్లడము లేదా రహదారుల పక్కన వున్న కల్వర్టులు, చెట్ల కింద కూర్చుని కబుర్లు చెప్తూ మద్యం సేవించి సీసాలు పగల కొట్టడం పరిపాటిగా మారింది. అలాగే చెరువు గట్టు న, కాలువల పక్కన మద్యం ప్రియుల ఆగడాలు పెరుగుతూనే వున్నాయి. ఆయా మండలాల పోలీసు అధికారులు పర్యవేక్షణ లేక పోవడం వల్ల మందు బాబులు చెలరేగిపోతూ వున్నారనే విమర్శలు వినవస్తూ వున్నాయి. అనేక పాఠశాలల్లో వాని ఆవరణలో రాత్రి వేళ మందు బాబులు మద్యం సేవించి సీసాలు పగల గొట్టిన సందర్భాలు అనేకం. అలాగే పేకాట కూడా గ్రామాలు, పట్టానల లో జోరుగా సాగుతోంది. పేకాట రాయుళ్ళ ని పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేసిన కూడ పరిస్థితి లో మార్పు లేదు. పనీ పాట లేకుండా జులాయిగా తిరిగే యువత మద్యానికి బానిసైన కొంత మంది నిత్యం మద్యం దుకాణాల వద్ద కనిపిస్తున్నారు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్రూం అందుబాటులో ఉన్నా.. చాలావరకు వినియోగించుకోవడం లేదు. మందు కొనుగోలుచేసి మద్యం దుకాణాల పక్కన, రహదారుల పక్కన తమకు అనువుగా ఉన్న స్థలాలను ఎంచుకొని ఆరుబయటే భాగా తాగేస్తున్నారు. ముఖ్యంగా నగర ప్రాంతాల్లో రోడు పక్కన వున్న మద్యం షాపుల ముందు ద్వి చక్ర వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతూ వున్నాయి. పిచ్చాపాటిగా మాట్లాడుకోవడం, మద్యం మత్తులో వాగ్వాదం పెరిగి ఒకరికొకరు గొడవపడటం, మద్యం మత్తులో కేరింతలు కొడుతుంటారు. నానాహం గామా చేయడం సర్వసాధారణంగా మారింది. దీంతో ఆమార్గంలో వెళ్లేవారు, స్థాని కంగా నివాసముండేవారు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది దుకాణాల వద్ద, అంతర్గత రహదారుల పక్కన



### తనిఖీలు శూన్యం

కాస్త స్థలం చూసుకొని మద్యం తాగుతున్నారు. అధికారుల తనిఖీలు అంతగా కనిపించకపోవడంతో ఈ తతంగం యథేచ్ఛగా సాగిపోతోంది. అడిగేవారు లేకపోవడంతో మందుబాబులు మరింతగా రెచ్చిపోతున్నారు.

### మందుబాబుల అడ్డాలుగా వెంచర్లు

పలుచోట్ల వెంచర్లుగా మారిన ప్రాంతాలు చదునుగా ఉండటంతో సాయంత్రమైందంటే అక్కడకు చేరి తాగుతున్నారు. ఆ మత్తులో కొంత మంది సరిగా నడవలేక ఎక్కడ పడితే అక్కడ పడిపోతున్నారు. అదే సమయంలో తమవాళ్లు ఎక్క దున్నారో, ఎప్పుడొస్తారో తెలియక కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. మద్యం మత్తు లో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ వున్నాయి. పోలీస్ అధికారుల తనిఖీలు నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేసి జైల్ కి పంపినా పరిస్థితి లో మార్పు లేదు., పెట్రోలింగ్ వాహనాలు మద్యం షాపుల ముందు హారన్ కొట్టకుండా వెళ్లడం, సంబధిత అధికారులకు నెల వారి మామూల్లు ముట్టడం వల్ల వారు దరిదాపు లోకి రావడం లేదనే ఆరోపణలు వినవస్తూ వున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరిస్థితి అన్ని జిల్లా, మండల కేంద్రంలలోని మద్యం షాపుల వద్ద వుంది. అధికారులు స్పందించి మద్యం షాపుల వద్ద వారి ఆగడాలను అరికట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి.

# వార్తల నిర్మాణం పూసల దండ తీరుగా ఉండాలి

కె.ఆర్ 'శైలి' పాత్రికేయ పాఠం
29.03.2026

ఎడిటింగ్ అంటే కుదింపు, కూర్పు అని అర్థం. ఉదాహరణకు ఓ సినిమాను సంవత్సరాలపాటు చిత్రీకరిస్తారు. 10 నుంచి 15 గంటల నిడివికల దృశ్యాల చిత్రీకరణను కుదించి, భావం దెబ్బతినకుండా వీక్షకులకు 3గంటల నిడివికల చిత్రాన్ని అందిస్తారు.ఈ బాధ్యతను నెరవేర్చేది ఎడిటర్. అదేవిధంగా గంటల తరబడి విపులంగా దృశ్యాలను చిత్రీకరించిన అంశాన్ని సమయానుకూలంగా, 20 నిమిషాలో, 30 నిమిషాలపాటో ప్రసారం చేయడానికి వీడియో ఎడిటర్లు అంశాన్ని కుదిస్తారు. అలాగే మండల విలేకర్లు, జిల్లా విలేకర్లు రోజువారి సంఘటనలను వార్తలను విపులంగా రాసి ప్రచురణార్థం పంపిస్తారు. విలేకర్లు పంపించిన విషయాలను యథాతథంగా ప్రచురిస్తే ప్రతికల్లో ప్రదేశం (స్పేస్) సరిపోదు. పత్రికల్లో ప్రదేశం (స్పేస్) విలువైనది. తక్కువ ప్రదేశంలో ఎక్కువ అంశాలను పాఠకులకు అందించాలి. అందుకే విలేకర్లు పంపించిన వార్తలను కుదించి తక్కువ ప్రదేశంలో వార్తలను కూర్పు చేయాలి. ఈ పనిని చేసేవారిని సంపాదకులు, ఉపసంపాదకులు అంటారు. వార్తను లేదా కథనాన్ని ఎడిటింగ్ చేసే సందర్భంలో జాగ్రత్తలు తప్పనిసరి. మూల విషయ భావం ఎట్టిపరిస్థితుల్లో దెబ్బతినరాదు.ఎడిట్ చేసే సందర్భంలో విలేకర్లు అక్కడ జరిగిన సంఘటనను వివిధ కోణాల్లో అర్థం చేసుకుని వార్తలను పంపిస్తుంటారు. వార్తల సేకరణ సమయంలో వారి దృష్టిలో అనేక అంశాలు కన్పిస్తాయి. ఇలా కన్పించిన అంశాల్లో ఒక్కసారి రాష్ట్రం మొత్తం పాఠకుల దృష్టిని ఆకర్షించే అంశాలు కూడా ఉంటాయి. ఆ విషయాలను ఒక్కోసారి వార్తలను పంపించిన విలేకర్లకు కూడా తెలియవు. కానీ అలా పంపించిన వార్తల్లోని వినూత్న కోణాన్ని సబ్ఎడిటర్ గుర్తించి ఆ కోణాన్ని ఆవిష్కరించాలి. ఉదాహరణకు జ్వరంతో ఓ గ్రామంలో ఇద్దరు వ్యక్తులు చనిపోయారని విలేకరి వార్తను పంపించారనుకుందాం. ఆ వార్తలో లోన ఎక్కడో స్వైన్ ఫ్లూతో ఆ ఇద్దరు వ్యక్తులు మృతిచెందారని డాక్టర్లు చెప్పారని ఆ విలేకరి వార్తలో ఓ చివరన పదాన్ని జోడించారని అనుకుందాం. అలాంటి సందర్భంలో సబ్ఎడిటర్ చేయాల్సిన పని ఏంటంటే? సైన్‌ఫ్లూతో మృతి చెందడం అనే విషయం ప్రాధాన్యత కల అంశం.ఈ అంశాన్ని హైలెట్ చేయాల్సి ఉంటుంది. వార్త రాసిన విలేకరికి స్వైన్‌ఫ్లూ



ప్రాధాన్యత తెలియకపోవచ్చు. కానీ అక్కడ డాక్టర్ నిర్ధారించిన అంశాన్ని యథాతథంగా రిపోర్ట్ చేసి పంపించాడు. అంశాన్ని సబ్ఎడిటర్లే గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలి. ఒక విలేకరి తను పంపే వార్తను ఒకటికి పది సార్లు పరిశీలించుకుని తనే పాఠకుడినైతే ఎలా ఉంటుందో అనే కోణంలో వార్తలను అక్షర దోషాలు లేకుండా వాఖ్యనిర్మాణం సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. ఎంత నాణ్యమైన సబ్ఎడిటర్ అయినా తన వార్తను ఎడిటింగ్ చేయలేనంతగా సంపూర్ణంగా వార్తను అందించినప్పుడే పాత్రికేయులు రాణించగలుగుతారు. వార్త అయినా కథనాలైనా విలేకర్లు రాసే వార్త ఒక పూసల గొలుసు మాదిరిగా ఉండాలి. గొలుసులో ఒక్క పూస తెగిపడిపోయిందంటే ఆ గొలుసే పూర్తిగా పనికి రాకుండా పోతుంది. అలాగా వార్త కూడా ఉండాలి. అదే విధంగా ఎంత మంచి విలేకరి రాసిన వార్తనైనా ఎడిటింగ్ చేసి తీరుతాననే ఆరోగ్యకరమైన పట్టుదల సబ్ ఎడిటర్‌లలో ఉండాలి.

**మరో అంశంతో..తదుపరి వ్యాసంలో**

**మానసాని కృష్ణారెడ్డి**
**9618616110**

# కార్మిక సంఘాలను కలవటానికి నిరాకరిస్తున్న సింగరేణి సిఎండి, డైరెక్టర్(పా)

**- ఇఫ్టు నేత ఈ కృష్ణ ఆరోపణ**

**జనోదయ, గోదావరిఖని, మార్చ్ 28:**

సింగరేణి ఆర్జీ–1 పరిధిలోని జీడికె 2ఏ ఇంక్లైన్ లో కార్మికులను జిఎల్బికెఎస్ – ఇఫ్టు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లా డుతూ... సింగరేణి సంస్థ సంక్షోభంలో ఉందని దీని నుండి బయటపడడానికి సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలు మరింత శాపంగా మారుతు న్నాయని తెలిపారు. కార్మికులు అనేక సమస్యలతో తప్పనిసరి పరిస్థితులతో సర్వీస్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు అనేకచోట్ల నిరంకుశంగా వ్యవహస్తున్నారని, సింగరేణికి కొత్తగా వచ్చిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



శ్రీ బుద్ధ ప్రకాష్ ను కలవడానికి నెల రోజుల నుండి ప్రయత్నిస్తున్న ఆయన అపాయింట్మెంట్ ఇవ్వటం లేదని ఆరో పించారు. మేము కార్మికుల సమస్యలు తన దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తు న్నప్పటికీ యాజమాన్యం సహకరిం చడం లేదు అని అన్నారు. కొత్తగూడెం హెడ్ ఆఫీస్‌లో అడుగుపెట్టడానికి అనేక ఆంక్షలు విధిస్తున్నారని తెలిపారు. కార్మి క సంఘ నాయకులు అధికారులను కలవడానికి లోనికి అనుమతించడం లేదని, డైరెక్టర్ పా గౌతమ్ పొట్రూ కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడ డానికి కలవడానికి నిరాకరిస్తు న్నాడని తెలిపారు. కార్మికులందరూ కూడా ఇట్టి పరిస్థితుల్ని అర్థంచేసుకోవాలని, వీరి అహంభావాన్ని పోరాటాలతో బుద్ధి చెప్పాలని కోరారు. ఇందులో నాయ కులు ఇ.నరేష్ ఐ రాజయ్య, ఇ రామకృష్ణ పాల్గొన్నారు.



# కార్మిక హక్కులను హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-టిబిజికేఎస్ నాయకులు ప్రతాప్ సారంగపాణి -**

**జనోదయ, మందమర్రి మార్చి 28:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం సింగరేణి కార్మికుల అనేక హక్కులు హరించి వేస్తుందని టీబీజీకేఎస్ నాయకులు ప్రతాప్ సారంగపాణి ఆరోపిం చారు. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించా లని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్ ఇచ్చి న పిలుపులో భాగంగా ఏరియాలోని కాసిపేట 2 గని పై శనివారం నిర్వహించిన ఆం దోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నెలకు 3 మెడికల్ బోర్డులు నిర్వహించి 100% కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సింగరేణి సంస్థకు ప్ర భుత్వం నుండి రావాల్సిన 49 వేల కోట్లు బకాయిలు పేరకుపోయి కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిని తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, మిత్ర కార్మిక సంఘాలకు బు ద్ధి చెప్పే రోజు ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. సింగరేణిలో వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించి, బకాయలు చెల్లించి సింగరేణి సంస్థను కాపాడాలని కోరారు. అనం తరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గని మేనేజర్ లక్ష్మి నారాయణకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకీ, యాదగిరి, రవి, రాజయ్య,తిరుపతి, కేదారి, మీస రాజేష్, రవి, దినేష్, శ్రీకాంత్, అర్జున్ , కార్మికులు పాల్గొనారు

---

## ఎమోషనల్ నెగ్లెక్ట్

# కన్పించని దాంపత్య దూరం

**-దాంపత్యంలో ప్రేమ ఉన్నా ,అనుబంధం ఎందుకు తగ్గిపోతుంది?**

**జనోదయ, గ్రేటర్ హైదరాబాద్, మార్చి 29:**

దాంపత్య జీవితంలో సమస్యలు అన్ని పెద్ద గొడవల రూపంలోనే కనిపించవు. కొన్ని సార్లు మాటల కన్నా మౌనం, కోపానికన్నా ఉపేక్ష, విమర్శల కన్నా భావోద్వేగ దూరం ఎక్కువ నష్టం చేస్తాయి. భార్యాభర్తల మధ్య ఒకరి భావాలను మరొకరు పట్టించుకోక పోవడం, వినకపోవడం, అర్థం చేసుకోక పోవడం– దీనినే ఎమోషనల్ నెగ్లెక్ట్ (భావోద్వేగ నిర్లక్ష్యం) అంటారు. ఇది బయటకి కనిపించదు కానీ నెమ్మదిగా లోపల బంధాన్ని దెబ్బతీస్తుంది. ప్రేమ ఉన్నట్టే కనిపించినా, లోపల ఒంటరితనం, వినిపించకపోవడం, అర్థం కాకపోవడం వంటి బాధలు పెరుగుతాయి.

**ఎమోషనల్ నెగ్లెక్ట్ అంటే ఏమిటి?**

ఎమోషనల్ నెగ్లెక్ట్ అనేది ఒకరిపై ఒకరు కోపంగా ఉండటం మాత్రమే కాదు. ఇది చాలా సూక్ష్మంగా ఉంటుంది.

మీ భావాలు చెప్పినా స్పందన రాకపోవడం

మీ బాధను చిన్నచూపు చూడటం

మీకు భావోద్వేగా మద్దతు అవసరమైనప్పుడు అందుబాటులో లేకపోవడం

ఇదేమంతా పెద్ద విషయం కాదు అని నిర్లక్ష్యం చేయడం

మాట్లాడుతున్న మనసుతో అనుసంధానం కాకపోవడం

ఇది అన్ని భావోద్వేగా నిర్లక్ష్యంలోకి వస్తాయి.

**దాంపత్యంలో ఇది ఎలా మొదలవుతుంది?**

ఎమోషనల్ నెగ్లెక్ట్ ఒక్క రోజులో రావడం కాదు. చిన్నచిన్న అలవాట్లు, పట్టించుకోని మాటలు, స్పందించని క్షణాలు కలిసి పడి పెద్ద దూరాన్ని సృష్టిస్తాయి.

**సాధారణ కారణాలు:**

బిజీ జీవితం, పని ఒత్తిడి

మొబైల్ / సోషల్ మీడియా మీద అధిక సమయం గడపడం

భావాలను వ్యక్తపరచలేకపోవడం

సమస్యలు చిన్నగా ఉన్నప్పుడే మాట్లాడుకోకపోవడం

అతనికి/ఆమెకు అర్థం కాదనే ముందస్తు నిర్ణయం

చిన్నప్పటి కుటుంబ వాతావరణం వల్ల భావోద్వేగంగా బయటకి చెప్పకపోవడం

ఎప్పుడు ప్రాక్టికల్ మాటలే మాట్లాడటం

భావోద్వేగ అనుసంధానం లేకపోవడం.

**ఎమోషనల్ నెక్లెస్ ఉన్న దాంపత్యంలో కనిపించే సంకేతాలు :**

భార్యాభర్తల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్తగా గమనించాలి.

1. మాటలు ఉంటాయి.... మనసులు కలవవు.

ఇంటి పనులు, పిల్లలు, ఖర్చులు, రోజువారి విషయాలు మాట్లాడుతారు. కానీ "నువ్వు ఎలా ఫీల్ అవుతున్నావ్?" అనే ప్రశ్న ఉండదు .

2. ఒకరు మాట్లాడితే మరొకరు పట్టించుకోరు.

"అంత చిన్న విషయానికి ఎందుకు బాధపడుతున్నావు.?"

'ఇది కూడా ప్రాబ్లమా?"

'డ్రామా చేయకు"

ఇలాంటి మాటలు వ్యక్తిని మరింత కృంగదీస్తాయి.

3. అవసరమైనప్పుడు భావోద్వేగ సహకారం దొరకదు

బాధగా ఉన్నప్పుడు, భయంగా ఉన్నప్పుడు, ఒత్తిడిలో ఉన్నప్పుడు... పక్కనే ఉన్న వ్యక్తి మనసుకు దగ్గరగా లేకపోవడం.

4. ఒంటరిగా ఉన్న భావన

పెళ్లి అయినా కుటుంబం ఉన్నా... లోపల మాత్రం "నేను ఒంటరిగా ఉన్నాను అనిపించడం".

5. గొడవలు తక్కువ... కానీ దగ్గరతనం కూడా తక్కువ

కొన్ని జంటలలో గొడవలు లేకపోవడం మంచిదనిపిస్తుంది. కానీ కొన్నిసార్లు అది దూరం పెట్టడం కూడా కావచ్చు.

**దీని ప్రభావం ఎంత తీవ్రంగా ఉంటుంది?**

ఎమోషనల్ నెక్లెస్ శారీరక హింసలాదా బయటకి కనిపించకపోయినా , మనసుపై దీని ప్రభావం చాలా లోతుగా ఉంటుంది.

**భార్యాభర్తలపై ప్రభావం:**

ఆత్మవిశ్వాసం తగ్గిపోవడం

'నేను ముఖ్యమైన వ్యక్తిని కాదేమో" అనే భావన

కోపం, నిరాశ ,మౌన బాధ

ఆందోళన లేదా కుంగుబాటు లక్షణాలు

్సఇంటిమసి తగ్గిపోవడం

అనుబంధం బలహీనపడటం

**కుటుంబంపై ప్రభావం:**

పిల్లలు భావోద్వేగంగా దూరంగా ఉండటం నేర్చుకోవడం

ఇంట్లో ఆత్మీయత తగ్గిపోవడం

కమ్యూనికేషన్ కల్చర్ తగ్గిపోవడం

చిన్న సమస్యలు పెద్దవిభేదాలుగా మారడం

**ఎమోషనల్ నెగ్లెక్ట్ ఎందుకు ప్రమాదకరమైనది?**

ఎందుకంటే ఇది శబ్దం చేయదు . ఇది అరవదు ,కొట్టదు, ఎప్పుడు పెద్ద గొడవగా బయటపడదు. కానీ నెమ్మదిగా అనుబంధాన్ని దూరం చేస్తుంది.

బంధం విడిపోవడానికి "పట్టించుకోకపోవడం "కూడా పెద్ద కారణమే అవుతుంది.

**దీనిని ఎలా మార్చుకోవచ్చు?**

శుభవార్త ఏమిటంటే – ఎమోషనల్ నెక్లెస్ ఉన్నా కూడా, అవగాహనతో దాన్ని మార్చుకోవచ్చు.

1. వినడం నేర్చుకోవాలి

పరిష్కారం చెప్పడానికి ముందు వినాలి.

నీకు ఇలా ఎందుకు అనిపించింది?

నేను నిన్ను సరిగా అర్థం చేసుకోలేదేమో?

నీ భావం నాకు ముఖ్యం

ఇలాంటి మాటలు బంధాన్ని తిరిగి బలోపేతం చేస్తాయి.

2. చిన్న ఎమోషనల్ చెక్ ఇన్స్ పెట్టుకోండి

రోజుకి 10 నిమిషాలు అయినా సరే: ఈరోజు ఎలా గడిచింది ఏదైనా బాధ పెట్టిందా?

నా నుంచి నీకు ఏమి కావాలి?

ఇలాంటి చిన్న సంభాషణలు పెద్ద మార్పు తెస్తాయి.

3. డిస్మిస్ చేసే మాటలు మానుకోవాలి

ఈ మాటలు అవాయిడ్ చేయాలి

అది కూడా పెద్ద విషయమా?

అంత ఓవర్ రియాక్ట్ అవ్వకు

నీకు ఎప్పుడూ ఇదే

ఇలాంటి మాటలు బంధాన్ని దూరం చేస్తాయి

4. విలువ ఇవ్వాలి

ప్రతి సమస్యకు పరిష్కారం అవసరం లేదు ఒక చిన్నమాట చాలు.

నీ బాధ నాకు అర్థం అవుతోంది

నువ్వు ఇలాగే అవడం సహజమే

నేను నీతోనే ఉన్నాను

5. మొబైల్ కంటే మనిషికి ఎక్కువ సమయం ఇవ్వాలి

ఒకే ఇంట్లో ఉండి ఒకే గదిలో కూర్చొని ఇద్దరూ చెరొక మొబైల్లో మునిగిపోతే దూరం పెరగడం సహజం.

6. అవసరమైతే కౌన్సిలింగ్ తీసుకోవాలి

దూరం చాలా ఎక్కువగా ఉంటే ఒక మంచి కౌన్సిలర్ సహాయం చాలా ఉపయోగపడుతుంది.

కపుల్ కౌన్సిలింగ్ ద్వారా భద్రత కలిగిన సంభాషణ పూర్తికాని భావోద్వేగ అవసరాలు మనసును నొప్పించే విషయాలు తిరిగి బంధాన్ని బలపరుచుకునే పద్ధతులు ..వీటిని అర్థం చేసుకొని దీనికి బంధాన్ని బలపరుచుకోవచ్చు.

**గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయం :**

ప్రేమ అనేది కేవలం బాధ్యతలు నిర్వర్తించడం కాదు. డబ్బు సంపాదించడం , ఇంటి పనులు చేయడం,పిల్లలను చూసుకోవడం–ఇది ముఖ్యం. కానీ వాటితో పాటు మనసును అర్థం చేసుకోవడం గొడ్డలి, భావాలకు చోటు ఇవ్వడం, పక్కన ఉండడం కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలి. "నేను నీతోనే ఉన్నాను"అనే అనుభూతి–దాంపత్యానికి అసలు బలం.



**ముగింపు:**

దాంపత్యంలో ఎప్పుడు పెద్ద గొడవలే ప్రమాదకరం కావు. కొన్నిసార్లు మాట్లాడకపోవడం ,వినకపోవడం, అర్థం చేసుకోకపోవడం, భావాలలో పట్టించుకోకపోవడం–ఇవే బంధాన్ని నెమ్మదిగా దూరం చేస్తాయి.

ఎమోషనల్ నెగ్లెక్ట్ ....కనిపించదు కానీ దాని గాయం లోతుగా ఉంటుంది. అందుకే దాంపత్యంలో ప్రేమతో పాటు వినికిడి ,స్పందన, భావోద్వేగ భద్రత కూడా అవసరం.

శరీరానికి ఆహారం ఎంత అవసరమో బంధానికి భావోద్వేగా అనుబంధం కూడా అంతే అవసరం.



**రాధిక సోమ**
**సైకాలజికల్ కౌన్సిలర్**
**సరస్వతి నగర్ కాలనీ, బోడుప్పల్,**
**హైదరాబాద్ 9347166650**

జనోదయ



# బొగ్గు గని కార్మికుల త్యాగాలను కించపరిచేలా 'భట్టి' వ్యాఖ్యలు

**-ఎఐటియుసి నాయకుల ఖండన**

**జనోదయ, మందమర్రి మార్చి 28:**

శాసనమండలిలో సింగరేణిలో జరిగిన మెడికల్ ఇన్వాలి డేషన్ నియామకాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తీవ్రంగా ఖండించింది. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ బీమనాధుని సుదర్శన్, జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ లు మాట్లాడారు.బొగ్గు గని కార్మికుల త్యాగాలను, వారు సాధించుకున్న హక్కులను కించపరిచేలా భట్టి విక్రమార్క వాఖ్యలు ఉన్నాయని వారు తీవ్రంగా విరుచుకుపడ్డారు. మెడికల్ ఇన్వాలిడేషన్ అనేది కార్మికులకు దక్కిన దయ కాదని కార్మికుల హక్కు అని వారు స్పష్టం చేశారు. భూగర్భ గనుల్లో దశాబ్దాల తరబడి ప్రాణాలకు తెగించి పని చేయడం వల్ల అనారోగ్యం పాలైన కార్మికుడి కుటుంబం రోడ్డున పడకుండా ఇచ్చే భరోసా మెడికల్ ఇన్వాలిడేషన్ అని అన్నారు. దీన్ని ఆర్థిక భారం గా చూడటం అంటే కార్మికుల శ్రమను అవమానించడమేనని వారు ప్రభుత్వంపై మండిపడ్డారు. మెడికల్ బోర్డు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో, అన్ని నిబంధనలను పాటించిన తర్వాతే ఇన్వాలిడేషన్ ప్రక్రియ జరుగుతుందని, అక్రమాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వారు స్పష్టం చేశారు. అక్రమాల సాకుతో మెడికల్ బోర్డు ఆపడం చాలా దారుణం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు లేక కారుణ్య నియామకాలు అనేవి



కార్మికుల చిరకాల పోరాట ఫలితం. వేలాది మంది యువతకు ఈ రూపంలో ఉపాధి లభించడం వల్ల కార్మిక కుటుంబాలు స్థిరపడ్డాయి తప్ప, సంస్థకు నష్టం వాటిల్ల లేదన్నారు.మెడికల్ ఇన్వాలిడేషన్ లో అక్రమాలు జరిగాయని విచారణ పేరుతో కార్మికులను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే ఏఐటీయూసీ ఊరుకోదని కార్మికులకు అండగా ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రకటనలను వెనక్కి తీసుకోవాలని, సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్న కార్మికుల పట్ల సానుకూల వైఖరిని ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం ఏఐటీయూసీ చేస్తున్న సేవ్ సింగరేణి జాతని విమర్శించిన ఐఎన్టియుసి నాయ కులు అధికార కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అసెంబ్లీ లో మెడికల్ ఇన్వాలిడేషన్ మీద కార్మికులకి ఇబ్బంది కలిగే వాఖ్యలు చేయడంపై ఐఎన్టియుసి నాయకులు కార్మికవర్గానికి ఏం సమా ధానం చెబుతారని వారు ప్రశ్నించారు. విచారణల పేరుతో కారుణ్య నియామకాలను నిలిపివేస్తే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు టేకుమట్ల తిరుపతి. పెద్దపల్లి బానయ్య. ఈ రాజేశ్వరరావు. సివి రమణ,పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, మర్రి కుమార స్వామి, కల్వల శ్రీనివాస్, పారిపెల్లి సంజీవ్ కుమార్. యూనియన్ కోశాధికారి జి సుదర్శన్ రెడ్డిలు పాల్గొన్నారు.

---

# డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మూడు రోజుల శిక్షణ

**జనోదయ, మంథని:**

మంథని మండలం మల్లేపల్లి గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఎంటర్ప్రెన్యూయర్షిప్ డెవలప్మెంట్ విద్యార్థుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది.కార్యక్రమం మొదటి రోజున గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణను విద్యార్థులు పుష్పగుచ్ఛంతో ఘనంగా ఆహ్వానించారు. అనంతరం సర్పంచ్ జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.తదుపరి కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు



సర్పంచ్‌ను మర్యాదపూర్వ కంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎరుకల రాయ మల్లు, మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్, మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి, శాత వాహన యూనివర్సిటీ ఎంటర్ప్రె న్యూయర్షిప్ డెవలప్మెంట్ రీసెర్చ్ పర్సన్ మనోహర్,కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



# జిల్లాలో 1655 కిలో లీటర్ల ఇంధన నిల్వలు సిద్ధం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**జనోదయ, మంథని:**

జిల్లాలో పెట్రోల్ (ఎంఎస్), డీజిల్ (హెచ్ ఎస్ డి) నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారుల నివేదికల ప్రకారం జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందన్నారు.జిల్లాలో మొత్తం 108 పెట్రోల్ బంకులు ఉండగా, రోజువారీ సగటు విక్రయాలు 255 కిలోలీటర్లు నమోదవుతున్నాయని తెలిపారు. ఇందులో పెట్రోల్ 82 కి.లి, డీజిల్ 173 కి.లిగా ఉన్నాయి. గడిచిన రోజున 240 కిలి ఇంధనం విక్రయించబడగా, ఇందులో పెట్రోల్ 78 కి.లీ, డీజిల్ 162 కి.లీ గా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1655 కిలీ ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఇందులో పెట్రోల్ 624 కి.లీ, డీజిల్ 1031 కి.లీ గా ఉన్నాయని తెలిపారు.అన్ని ఆయిల్ కంపెనీలు (ఐ ఓ సి ఎల్, హెచ్ పి సి ఎల్, బి పి సి ఎల్ ) ద్వారా సరఫరా సాధారణంగా కొనసాగుతోందని, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా అవసరమైన మేరకు మాత్రమే ఇంధనం వినియోగించాలని కలెక్టర్ సూచించారు.

---

# స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ -**

**జనోదయ, మందమర్రి మార్చి 28:**

సింగరేణి యాజమాన్యం నిరుద్యోగ యువతీ యువకు లకు స్వయం ఉపాధి కల్పించడంలో బాగంగా అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించు కోవాలని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ కోరారు. రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రినర్షిప్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కాస్మోటాలజీ కోర్సు పూర్తి చేసిన వారికి శనివారం సర్టిఫికెట్లను అందచేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సి అండ్ ఎండీ సూచనల మేరకు నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చే దిశగా సింగరేణి సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా సామా జిక బాధ్యతగా ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనీ ఆర్థికంగా ఎదగాలన్నారు. సింగరేణి సంస్థ అందిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను నిరు ద్యోగులు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొంది పలువురికి ఆదర్శంగా నిలవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో సింగరేణి సేవ అధ్యక్షురాలు శ్రీవాణి రాధా కృష్ణ , ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, ఎంవిటిసి అడిషనల్ మేనేజర్ టి శ్రీధర్, అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్, అశోక్ కుమార్, కాస్మోటాలజీ ట్రైనర్ ప్రీతి, ఎంవిటిసి ఇన్స్ట్రక్టర్ డి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళన

రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు

# చేసి తీరతాం

## ఎవరు అడ్డుకోవాలని చూసినా ప్రాజెక్టు ఆగదు

- అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు నిలవదు
- ఇది దైవ కార్యం
- సీఎం రేవంత్ రెడ్డి
- ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన
- ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు
- ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం..
- ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి.. ప్రజలే మాకు దేవుళ్లు
- వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం
- చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం
- ఢిల్లీలా హైదరాబాద్‌ను కానివ్వం

హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం.



రంగారెడ్డి: మార్చి 28:

రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి?. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారింది. హైదరాబాద్ చరిత్ర కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది. ఢిల్లీ లాంటి నగరాల్లో కాలుష్యంతో జన జీవనం స్తంభించింది. అలాంటి నగరాల నుంచి మనం నేచుకోవాల్సిన అవసరం ఉంది. మూసీ పరీవాహకంలో మతసామరస్యానికి చిహ్నంగా మసీదు, చర్చిని నిర్మించబోతున్నాం. గోదావరి జలాలను తరలించి మూసీలో నిరంతరం నీరు పారేలా చర్యలు తీసుకుంటున్నాం. మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రజల కష్టాలు చూడలేని వారు రాయి కంటే కఠినాత్ములు. మానవ తప్పిదాలను సరిదిద్దకపోతే చరిత్ర మనల్ని క్షమించదు. మూసీ పరీవాహక ప్రజాప్రతినిధులు నదీ ప్రక్షాళన చెయ్యాల్సిందే అని రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇస్తున్నారు.కానీ తాము చేయలేనిది ఎవరూ చేయొద్దనే అక్కసుతో కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో ఎన్నో పదవులు అనుభవించిన మా అక్క కుమారుడు.. అభివృద్ధిని అడ్డుకోవడానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజా ప్రతినిధిగా ఉండే అర్హత ఉందా?. మా అక్కకు ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. నీ పుత్ర రత్నం నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్‌లో వేసిన కేసును వెనక్కి తీసుకోవాలి. లేకపోతే ప్రజలే మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తారు. మీ వెనక ముసుగు తొడుక్కున్న వారికీ చెబుతున్నా ఇలాగే వ్యవహరిస్తే ఇప్పుడున్న స్థానం కూడా వారికి ఉండదని సీఎం హెచ్చరించారు.

# పడిక్కల్ ఊచకోత..




## ఆరంభ పోరులో సన్‌రైజర్స్ ఓటమి

ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఓటమి తప్పలేదు. భారీ స్కోర్ల మ్యాచ్‌లో దేవ్‌దత్ పడిక్కల్(61), విరాట్ కోహ్లీ(69 నాటౌట్)ల మెరుపులతో ఆర్సీబీ జయకేతనం ఎగురవేసింది. హైదరాబాద్ నిర్దేశించిన 202పరుగుల ఛేదనలో ఆరంభంలో ఫిలిప్ సాల్ట్(8) ఔటైనా.. ఇంప్యాక్ట్ ప్లేయర్ పడిక్కల్ సునామీలా విరుచుకుపడ్డాడు. రజత్ పాటిదార్(31) ధనాధన్ ఆటకు కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్ తోడవ్వగా ఆర్సీబీ అలవోకగా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. పంతొమ్మిదో సీజన్ ఆరంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ పంజా విసిరింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆర్సీబీ భారీ లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. కొండంత ఛేదనలో దేవ్‌దత్ పడిక్కల్(61) ఊచకోతకు విరాట్ కోహ్లీ(69 నాటౌట్) క్లాస్ బ్యాటింగ్ తోడవ్వగా సన్‌రైజర్స్ బౌలర్లు బేజారయ్యారు. చిన్నస్వామి స్టేడియంలో పడిక్కల్, కోహ్లీ మెరుపులతో లక్ష్యం కరుగుతూ పోయింది. మూడో వికెట్‌కు పడిక్కల్‌తో 28 బంతుల్లోనే యాభై రన్స్ పిండుకున్న విఆరాట్ ఆ తర్వాత రజత్ పాటిదార్(31)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు.మలింగ ఓవర్లో దూబే క్యాచ్‌తో పటిదార్ ఔటవ్వగా.. ఆ తర్వాతి బంతికే జితేశ్ శర్మ(0) సైతం వెనుదిరిగాడు. అయినా కోహ్లీ ఉండడంతో ఆర్సీబీ జట్టు కూల్‌గా ఉంది. హర్షల్ పటేల్ ఓవర్లో సిక్సర్, ఫోర్, ఫోర్ బాదిన కోహ్లీ జట్టును గెలిపించాడు. 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకున్న బెంగళూరు అదిరే బోణీ కొట్టింది. బౌలర్ల వైఫల్యంతో కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ఇషాన్ ఓటమిని ఎదుర్కొన్నాడు. పంతొమ్మిదో సీజన్ ఆరంభ పోరులో టాస్ ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆదిలో తడబడినా కోలుకుంది. టాపార్డర్ విఫలమైన చోట ఇషాన్ కిషన్(80 :38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. హెన్రిచ్ క్లాసెన్(31) జతగా 97 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పిన ఇషాన్ భారీ స్కోర్‌కు బాటలు వేశాడు.అనంతరం అనికేత్ వర్మ(43: 18 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) నేనున్నాగా అంటూ తనమార్క్ విధ్వంసంతో ఆర్సీబీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇషాన్, అనికేత్ మెరుపులతో ఆరెంజ్ ఆర్మీ ప్రత్యర్థికి 202 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.



# ఇషాన్ కిషన్ కెప్టెన్ ఇన్నింగ్స్

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ మొదటి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్(80) రెచ్చిపోయాడు. కెప్టెన్ ఇన్నింగ్స్‌తో విరుచుకుపడిన అతడు జట్టుకు స్కోర్‌నందించాడు. ఆర్సీబీ పేసర్ జాకబ్ డఫ్ఫీ(3-22) ధాటికి ఆరంభంలోనే కష్టాల్లో పడిన సన్‌రైజర్స్‌ను హెన్రిచ్ క్లాసెన్(31)తో ఆదుకున్న ఇషాన్ సిక్సర్లతో హోరెత్తించాడు. సాల్ట్ మెరుపు ఫీల్డింగ్‌తో అతడు ఔటయ్యాక ఆఖర్లో అనికేత్ వర్మ(43) దంచేశాడు. 19వ ఓవర్లో ఈ చిచ్చర పిడుగు 17 పరుగులు పిండుకోగా.. హైదరాబాద్ 201 పరుగులు చేయగలిగింది.పంతొమ్మిదో సీజన్ ఆరంభ పోరులో టాస్ ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆదిలో తడబడినా కోలుకుది. టాపార్డర్ విఫలమైన చోట ఇషాన్ కిషన్(80 38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. హెన్రిచ్ క్లాసెన్(31) జతగా 97 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పిన ఇషాన్ భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. అనంతరం అనికేత్ వర్మ(43 18 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) నేనున్నాగా అంటూ తనమార్క్ విధ్వంసంతో ఆర్సీబీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇషాన్, అనికేత్ మెరుపులతో ఆరెంజ్ ఆర్మీ ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.జాకబ్ డఫ్ఫీ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లో సిక్సర్‌తో అలరించిన అభిషేక్ శర్మ(7) దూకుడు పెంచే క్రమంలో టైమింగ్ కుదరక జాకబ్ డఫ్ఫీ(3-22) ఓవర్లో వెనుదిరిగాడు. చివరి బంతికి సిక్సర్ కొట్టే ప్రయత్నంలో ట్రావిస్ హెడ్(11) బౌండరీ లైన్ వద్ద సాల్ట్ చేతికి చిక్కాడు. దాంతో.. రెండు కీలక వికెట్లు కోల్పోయింది. అనంతరం కెప్టెన్ ఇషాన్ కిషన్(23 నాటౌట్) జతగా క్రీజులో నిలుస్తాడనుకున్న నితీశ్ రెడ్డి(1) సైతం తేలికగావికెట్ ఇచ్చేశాడు. డఫ్ఫీ బౌలింగ్‌లోనే పేలవ షాట్ ఆడి చేతికి చిక్కాడు. మూడు వికెట్లు పడిన వేళ అభినందన్ సింగ్ ఓవర్లో రెచ్చిపోయిన ఇషాన్ వరుసగా సిక్స్, ఫోర్, సిక్స్ బాదడంతో పవర్ ప్లేలో 3 వికెట్ల నష్టానికి ఎస్ఆర్‌హెచ్ 49 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్(31), ఇషాన్‌లు దూకుడు పెంచి 28 బంతుల్లోనే 50 రన్స్ జోడించి ఆదుకున్నారు.డాపెడా బౌండరీలతో వీరిద్దరు విరుచుకుపడగా 13వ ఓవర్లోనే స్కోర్ 120 దాటింది. అయితే.. షెపర్డ్ ఓవర్లో బౌండరీ లైన్ వద్ద సాల్ట్ స్టన్నింగ్ క్యాచ్‌తో క్లాసెన్ పెవిలియన్ చరగా.. సిక్సర్ బాదిన సలీల్ అరోరా(9)ను సుయాశ్ వెనక్కి పంపాడు. సాల్ట్ పరుగెడుతూ ఒంటిచేత్తో క్యాచ్ అందుకోవడంతో ఇషాన్ ఔటవ్వగా.. 155 వద్ద ఆరో వికెట్ పడింది.ప్రధాన ఆటగాళ్లు ఔటనా ఒత్తిడికి లోనవ్వని అనికేత్ వర్మ(43) క్లాస్ ఆటతో చెలరేగాడు. భువనేశ్వర్, కృనాల్ ఓవర్లో సొగసైన బౌండరీలతో అలరించాడు. షెపర్డ్ వేసిన 18వ ఓవర్లో స్ట్రెయిట్‌గా 100 మీటర్ల సిక్సర్ బాదిన ఈ చిచ్చరపిడుగు.. తర్వాతి బంతికి ఫోర్, సిక్సర్ రాబట్టాడు. అదే ఓవర్లో అతడు ఔట్‌కాగా చివరి ఓవర్లో 9 పరుగులు రావడంతో హైదరాబాద్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది.